**మొదటి పాఠం నుండి సారాంశం:**

క్రైస్తవ నాయకత్వం అనగా సజీవుడైన దేవుని మార్గమును వుద్దేశపూర్వకంగా ఇతరులపై ప్రభావం చూపడం లేక ఇతరులను ప్రేరేపించడం. 'మంచి తల్లిదండ్రులు' అనే మాదిరికరమైన పాత్రను మనం శ్రద్ధగా ఆలోచిస్తే, ఈ ఉదాహరణ, క్రైస్తవ నాయకత్వం యొక్క వుదేశాన్ని లోతుగా అర్ధంచేసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇంకా ముందుకు వెళ్తే, క్రైస్తవ నాయకత్వం అనేది సంపాదించేది మరియు సహజంగా వచ్చేది. అనగా అనుభవం మరియు శిక్షణ ద్వారా అలాగే స్వాభావికంగా. దేవుని యొక్క క్షమాపణ మరియు రక్షణ గురించిన అవగాహన, పరిశుద్ధ గ్రంథం లోని దేవుని వాక్యాలకు అంటుకట్టబడి వుండటం, ప్రార్ధన, మరియు ఇతర క్రైస్తవులతో సహవాసం కలిగి వుండటం వంటివి అన్ని రకముల క్రైస్తవ నాయకత్వానికి నిత్యవసరములు.

**నాయకుల యొక్క అవసరత ఏమిటి?**

ప్రతియొక్క వ్యక్తి జీవితానికి లక్ష్యం చాలా అవసరమైనది. ఇటీవల దశాబ్దాలలో, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతాలలో, నాయకత్వం పై ఊహించనంత ఆశక్తి మొదలయింది. వివిధ రకములైన పుస్తకాలు మరియు చర్చలు దీనిపై అందుబాటులోకి వచ్చాయి. ఎందుకు? సంఘంలో విస్తృతమైన మార్పులు రావడమే ఇందుకు కారణమని చాలామంది అభిప్రాయం. సాంప్రదాయాలు గురించి పరిశీలించే నిపుణులు ఇది ఒక 'అపూర్వమైన మార్పులు' లేక 'సాంప్రదాయపరంగా ప్రకంపనులు' పొందిన యుగం లేక 'ప్రపంచ వీక్షణలో ఎంతో మార్పులు జరుగుతున్న కాలంలో జీవిస్తున్నాం అని చెప్తున్నారు. పెనుమార్పులు, పరిశ్రమల్లోను, ప్రయోగాశాస్త్రము మరియు సాంకేతిక విజ్ఞానం లోనే కాక, సంఘం మరియు మతాలలో కూడా UK ఉపద్రవం తో కూడిన మార్పును అనుభవిస్తుంది. కనుక, UK లో ప్రజలు నాయకత్వం కొరకు మరియు జీవితం యొక్క పరమార్ధాన్ని తెలుసుకోవటానికి ఒక మార్గం కోసం ఎదురు చూస్తున్నారు. ఇది క్రైస్తవ నాయకులకు ఒక సవాలు.

ఈ సందర్భంగా, ప్రాంతీయ సంఘాలలో మంచి నాయకత్వం యొక్క అవసరతం ఏమిటి? చర్చించండి.

**'కాపరి'** : 'యెహోవ నా కాపరి' (కీర్తనలు 23:1)

ప్రాంతీయ సంఘానికి మార్గాన్ని చూపడానికి, గొర్రెలను నడపడానికి మరియు కాపరిగా ఉండటానికి 'గొర్రెలకు గొప్ప కాపరి అయిన ప్రభువైన యేసు క్రీస్తు' యొక్క నడిపింపు క్రింద ఉన్న క్రైస్తవ నాయకులు చాల అవసరం. ప్రాంతీయ సంఘం యొక్క విధానం మరియు ఎవరెవరు ఎందులో ఇముడుతారో తెలియపరచడానికి క్రైస్తవ నాయకత్వం అవసరం. తప్పిపోయిన స్థితి లో వుంటే ఎక్కడున్నావో తెలిదు, ఎక్కడికి వెళ్ళాలో మార్గం కూడా తెలిదు.. కాని దొరికిన స్థితి అంటే దేవుని యొక్క ప్రణాళికలో ఎక్కడున్నావో తెలుసుకొని, ఆ మార్గంలో ముందుకు నడవడం. ఆలోచిస్తే, 'పిలుపు' మరియు 'దైవిక గుణం' మాత్రమే కాక, సంఘాన్ని నడిపించటం, కాపరిగా వుండటం వంటివి

కూడా క్రైస్తవ నాయకత్వం యొక్క ముఖ్య ధర్మాలు. ఆశక్తికరంగా 'సంఘకాపరి' మరియు 'గొర్రెలకాపరి' అను పదాల భావం చాలా దగ్గరగా వుంటాయి. ప్రధాన కాపరి కేవలం ఒక్కరు మాత్రమే (1 పేతురు 5:4). ఆయన యేసు క్రీస్తు ప్రభువు. యేసు క్రీస్తు ప్రభువు ఉన్నతమైన కాపరి.. ప్రాంతీయ సంఘానికి నాయకుడు అనగా క్రీస్తుకు క్రింద వుండే కాపరి గురించి క్రొత్త నిభందన మాట్లాడుతుంది. కాపరితత్వం అన్ని స్థాయిల్లో ఉన్న క్రైస్తవ నాయకత్వానికి వర్తిస్తుంది. ఉదాహరణ: CAP రిలీఫ్ (దుర్వ్యసనాలతో బాధపడే వారికి సహాయం చేసే పరిచర్య) లేక ఫుడ్ బ్యాంకు (Food Bank ) . బైబిల్ సమయంలో ఒక కాపరి వెనుక నుండి గొర్రెలను నడిపించేవారు. కాపరితత్వం అనే ఈ అంశం పలు విధములతో కూడినదై వుంటుంది. అవి ముందు పాఠాల్లో నేర్చుకుందాం.

**గతం నుండి నేర్చుకొనుట:**

ఒక వ్యక్తి నాయకత్వంలో ఎదగాలంటే తాను గతం నుండి నేర్చుకోవటం అనేది చాల ప్రాముఖ్యమైనది. పాత నిభందనలో జరిగిన ఇశ్రాయేలు ప్రజల యొక్క వైఫల్యం ద్వారా మనం పాఠాలను నేర్చుకోవడానికి క్రొత్త నిబంధనలో ప్రస్తావించబడింది (1 కొరింథీయులకు 10:1-13) '...పూర్వమందు వ్రాయబడిన వన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడి యున్నవి'. (రోమీయులకు 15:4)

ఒక గొర్రెల కాపరి తన మందను నడిపించటానికి ముందుగానే మార్గాన్ని చూస్తాడు. కాని, గతం గురించి పూర్తి అవగాహన వుండటం వారికి చాల అవసరం (గొర్రెలు ఇదివరకు నడిచిన పచ్చిక ప్రాంతాలు గురించి). ఒక క్రైస్తవుడు తరుచు, తాను విస్తృతంగా ఆలోచించి గతంలో ఏమైనా పొరపాట్లు చేస్తే వాటినుండి నేర్చుకుంటూ వుండాలి. ఒక గొర్రెల కాపరి ఆపదలను బట్టి ఏ పచ్చిక ప్రాంతాలను మరల దర్శించ కూడదు అనేది అనుభవం ద్వార నేర్చుకుంటాడు. ఈ అనుభవం తనయొక్క మార్గాన్ని, భవిష్యత్తును తెలుసుకోవటానికి ఉపయోగపడుతుంది.

క్రైస్తవ నాయకత్వానికి పిలవబడటం మరియు దైవికలక్షణాలు కలిగి వుండటం ప్రధానం అయినప్పటికీ, కొన్ని పొరబాట్లు జరుగవచ్చు. మంచి నాయకుడు తప్పులు జరిగినప్పుడు అదే అంతం అని అనుకోకుండా పొరబాట్లు సరిచేసుకోవొచ్చు అని తెలుసుకుంటాడు. వాస్తవంగా ఇలా చేయుట నాయకత్వాన్ని బలపరుస్తుంది. ఉదాహరణ: కాపరిగా నేను మొదటిసారి విధిలోనికి వచ్చినప్పుడు అనుభవం లేకపోవటం వల్ల రెండు పెద్ద పొరబాట్లు చేశాను (ఇప్పటికి చేస్తున్నాను), నాకు తెలిసి అవి మరలా చేయను. ఆ అనుభవం నుండి నాయకునిగా జ్ఞానంలో ఎదిగాను. ఖచ్చితంగా మరలా ఆ పచ్చిక ప్రాంతాలను సందర్శించను. లేక విపత్తు కు చోటు వున్నా ఆ మార్గాలలో ప్రవేశించను.

నాయకత్వంలోని లోటుపాట్లు ఆ నాయకునికి ఉండవలసిన జవ్వాబుదారితనం యొక్క ముఖ్యతను వెల్లడిపరుస్తుంది, ఇది ఒక పరిచర్య యొక్క సమన్వయకర్తతోగాని లేక సంఘ కాపరితో గాని. సంఘకాపరి, నాయకత్వపు గుంపుకు జవాబుదారిగా వుండటం ఆరోగ్యకరం. ఒకరు గొప్ప లేక ఒకరు తక్కువ అని కాదు గాని ఒకరికిఒకరు జవాబుదారిగా

వుండటం. ఇలా చేయడానికి నిజాయితీ మరియు యదార్థత అందరు కలిగి వుండాలి.  ఒకవేళ ఏదైనా పాపం వలన నాయకుడు తప్పిపోతే. పశ్చాత్తాపంతో దేవుని క్షమాపణ కోరటం అన్నింటికంటే కూడా ప్రాముఖ్యమైనది. ఇతరుల నుండి క్షమాపణ కోరటం కూడా ఇందులో బాగం కావొచ్చు. ఒకోసారి వ్యభిచారం లేక దొంగతనం వంటి ఘోరమైన పాపములు చేసినప్పుడు, ఆ నాయకుడు తన బాధ్యతల నుండి తప్పుకోవాలి. కాని, పరిశుద్ధ గ్రంథం యొక్క సిద్ధాంతం చూస్తే, మనదేవుడు రెండవ అవకాశం ఇచ్చే దేవుడుగా కనిపిస్తున్నాడు. పాత నిభంధనలోని యోనా మరియు క్రొత్త నిభంధనలోని అపోస్తులుడైన పేతురు యొక్క వైఫల్యాలను గమనించండి. దేవుణ్ణి మార్గాన్ని చూపించమని అడుగుతూ, గతం నుండి నేర్చుకుంటూ వుండటం క్రైస్తవ నాయకత్వానికి ఎంతో సహాయపడుతుంది.

“యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు...... తన నామమునుబట్టి నీతిమార్గములలో నన్ను నడిపించు చున్నాడు.” - కీర్తనలు 23:1,3

**ప్రస్తుతం గురించిన అవగాహన:**

ఒక కాపరి గతం గురించి ఆలోచించి, దాని నుండి నేర్చుకోవటం మాత్రమే కాక, ప్రస్తుతం గురించి కూడా ఎంతో అవగాహన కలిగివుండాలి. గతంలోనే వుండిపోవటం లేక భావిష్యతులో చిక్కుబడిపోవటం అనే ప్రమాదంలో వుంటే, ప్రస్తుతాన్ని సరిగ్గా ఉపయోగించుకోలేము. చరిత్ర కూడా ' ఒకప్పటి ప్రస్తుత '.

**గతం, ప్రస్తుతం, భవిష్యత్తు - వీటిలో కాపరికి అతిప్రాముఖ్యమైనది ఏమిటి?**

నిస్సందేహంగా అది ప్రస్తుతమే. ప్రాధమికంగా ప్రస్తుతం నడిపించడమే క్రైస్తవ నాయకత్వం యొక్క లక్ష్యం. గతం నుంచి నేర్చుకొని ఫలభారితంగా వుండటం మరియు వివేకంతో భవిష్యత్తు కొరకు సిద్ధపడటం వంటివి అవసరమే కావొచ్చు. కాని ప్రస్తుతంలో నడవటమే ముఖ్యమైనది. ఈరోజు ఎలా నడిపిస్తున్నవో, రేపు ఎలా నడిపిస్తావో అనేదాన్ని నిర్ధారిస్తుంది. సహజంగా ప్రస్తుతంలో ఎపుడు ఏ పనిచేయాలో,  ఏ నిర్ణయం తీసుకోవాలో తెలిసివుండాలి. నాయకత్వానికి ప్రాముఖ్యంగా సమయం ఏర్పాటు చేసుకోవడం తెలిసి వుండాలి, దానిని 'కైరోస్' (kairos) సమయం అని పిలుద్దాం. కైరోస్ ఒక గ్రీకు పదం. దాని భావం ప్రత్యేకమైన లేక సమయోచితమైన సమయం. సమయానికి ఇంకో గ్రీకు పదం 'క్రోనోస్' (chronos). దీని భావం పారంపరానుగత సమయం లేక కాలక్రమానుసర సమయం. కైరోస్, సమయం గడవడం కు సంభందించినది, ఆ క్షణం లేక సమయం ఏదో విశేషమైనది సంభవించును అని అర్ధం.

చాలా సందర్భాలలో అనేక మంది యేసు ప్రభువుయొక్క నిజ స్వరూపం మరియు తాను లోకమునకు వచ్చిన ప్రధాన ఉద్దేశ్యం గురించి ప్రజల దృష్టికి బహిర్గతం చేయాలని ఒత్తిడి తెచ్చేవారు. కాని ప్రతీసారి యేసు ప్రభువు 'నా సమయం (కైరోస్) ఇంకను రాలేదు' (యోహాను 2:4, 7:6, 7:8, 7:30, 8:20) అని చెప్పెను. అప్పటికీ ఆయన నాయకత్వాన్ని అభ్యసిస్తూనే వున్నారు. కాని 'ఇప్పుడు కాదు', 'నా సమయం ఇంకను రాలేదు' అని చెప్పడం కూడా

ఆయన నాయకత్వంలో భాగమే. ఒక సందర్భంలో 'నాకు ఏర్పరచబడిన సమయం దగ్గరకు వచ్చింది' (మత్తయి 26:18) అని యేసు చెప్పెను. ప్రస్తుత పరిస్థితులను ఆధారం చేసుకొని, క్రొత్త పచ్చిక ప్రాంతాలకు ఎప్పుడు వెళ్ళాలి అనేది కాపరి నిర్ణయించుకోవాలి. యేసు ప్రభువు పరిచర్యలో ఒక సమయం వచ్చి అకస్మాతుగా ఆయన 'నా సమయం వచ్చింది' (మార్కు 14:41, యోహాను 12:23, 13:1, 17:1) అని చెప్పెను. అది సిలువ వేయబడుట మరియు పునరుత్థానము అను అత్యున్నత స్థితికి దారితీసింది.

ఒక క్రైస్తవ నాయకునికి ఈ కైరోస్ సమయం అర్థం చేసుకునే సామర్థ్యం కొంతవరుకు వుండాలి. ఇది కొన్నిసార్లు అనుకోకుండా సంభవించవచ్చు కాని ప్రార్థనపూర్వకమైన సిద్ధపాటు తోనే ఇది సాధ్యం. జాన్ మాక్స్వెల్ వ్రాస్తూ " గొప్ప నాయకులకు ఏం చేయాలి, ఎక్కడికి వెళ్ళాలి అనే వాటితో పాటు ఎప్పుడు నడిపించాలి కూడా తెలిసివుంటుంది" అని చెప్పెను.

**భవిష్యత్తుకు సిద్ధపాటు:**

క్రైస్తవ నాయకత్వం యొక్క గతం, ప్రస్తుతం మరియు భవిష్యత్తు పరిమాణాలు పూర్తి చేయుటకు, ప్రతి క్రైస్తవ నాయకుడు ఎప్పుడు ముందుకు సాగుతూనే వుండాలి అని మరియు భవిష్యత్తుకు సిద్ధ పడుట అవసరం అని తెలిసి వుండాలి. జీవితం ఒకే చోటు నిలిచిపోయి వుండకోడదు. గతంలో లేక ప్రస్తుతములోనే నిలిచిపోతే, క్షీణ దశకు చేరుకోవాల్సి వస్తుంది. ప్రతీ ప్రాంతీయ సంఘాల్లో , ముఖ్యంగా అందులోని ఇతరమైన కార్యక్రమాలు, సలహాలు లేక వ్యవస్థల్లో క్రియాశీలకమైన కదలిక తప్పనిసరిగా అవసరం. లేకపోతే క్రైస్తవ సంఘం ఒక సంగ్రహాలయము (museum) వలే మారి, సమాధి గా (mausoleum) తయారయ్యే ప్రమాదం వుంది. గొర్రెలను, కాపరి గనుక ఒకే 'పచ్చిక ప్రాంతములో' వుంచేస్తే ఈ ప్రమాదమే జరుగుతుంది. అప్పుడు లేమి, రోగములు మరియు మరణము వంటివి సంభవిస్తాయి. అలానే, క్రైస్తవ సంఘం, కదలిక లేని స్థితిలో వుంటే, సమస్యలకు త్వరగా లోనగుతుంది.

గొర్రెల మందను లేక సమూహాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి మరియు అభివృధికి గొర్రెల కాపరి నవీనమైన కొత్త పచ్చిక ప్రాంతాలకు సరైన మార్గంలో నడిపించాలి. మంచి నావికుడు మార్గాన్ని ముందుగానే చూస్తాడు. సంఘం లేక సమూహం లేక వ్యవస్థ పెరిగే కొద్ది, మార్గాన్ని ముందుగానే చూచే స్పష్టమైన దైవిక దృష్టి అవసరం. గతం నుండి ఏం నేర్చుకోవచ్చు అనేది చర్చించుకున్నాం. ప్రస్తుతంలో ఏం చేస్తున్నాం అనేది భవిష్యతును నిర్ధారిస్తుంది .

ప్రస్తుతంలో ముందుకు నడిచే ప్రతి క్రైస్తవ నాయకుడు, కాపరివంటివాడు. ఒక కాపరి నిరంతరం తన గొర్రెల మందను కనిపించని ప్రమాదాలు మరియు ఉచ్చుల నుండి కాపాడుతూనే ఉంటూ, సరైన మార్గంలో నడిపించును. ఇంకా ముందుకి వెళ్తే, గొర్రెలను సరైన దారిలో నడిపించడానికి ముఖ్యంగా ఆహారం, నీరు, మరియు తగిన ఆశ్రయం నిరంతరం అందజేస్తూనే వుండాలి. కనుక ప్రస్తుతంలో సరైన కాపరితత్వం లేకపోతే భావిష్యతుకు అవకాశమే లేదు.

**సాహసం:**

సరైన భావిష్యతులోనికి సమూహాన్ని నడిపించుటకు ఏమేమి అవసరం? సాహసం చాల ప్రాముఖ్యం. ఏ ఒక్కరు భవిష్యతును ముందుగానే తెలుసుకోలేరు, కాని దేవుని కృప చేత ఇవ్వబడిన జ్ఞానం ద్వార భవిష్యతును కొంతవరుకు నిర్దారించుకోవచ్చు.

మంచి నాయకులు ఇతరులు చెప్పేది వింటారు. ఉతమమైన నూతన పచ్చిక ప్రాంతాలను తెలుసుకోవడానికి ఒక కాపరి ఇతర కాపరులనుండి కూడా సలహాలు తీసుకోవచ్చు. ఇంకా చెప్పాలంటే, మందను అలా కొత్త పచ్చిక ప్రాంతాలకు నడిపించాలి అనే నిర్ణయం తీసుకునే ముందు, అవకాశం వుంటే కాపరి ఖచ్చితంగా అక్కడి పరిస్థితులను పరిశీలించును.

నాయకత్వంలో ఎప్పుడూ తెలియని అంశము ఉంటూనే వుంటుంది. కాని అలాంటప్పుడే ఇంకా ఎక్కువగా నమ్మకం చూపించాలి, దానినే విశ్వాసం అని పిలుస్తాం. మంచి నాయకత్వం ఎప్పుడూ సత్యం మరియు విశ్వాసం కలయికతోనే వుంటుంది కాని సత్యం మరియు భయంతో కాదు. పాతనిభందనలో, మోషే ఎలాగ ఒకో గోత్రం నుండి 12 మంది గూఢాచారులను  వాగ్దాన భూమిని అన్వేషించడానికి పంపించడం చూస్తాం. వారిలో 10 మంది గూఢాచారులు తిరిగి వచ్చి సమాచారాన్ని సత్యం మరియు భయంతో కలిపి ఈ విధంగా చెప్పారు 'అయితే ఆ దేశములో నివసించు జనులు బలవంతులు; వారి పట్టణములు ప్రాకారముగలవి అవి మిక్కిలి గొప్పవి...' (సంఖ్యాఖాండము 13:28). మిగతా 2 మంది గూఢాచారులు, కాలేబు, యెహోషువా, సత్యం మరియు విశ్వాసం తో కలిపి 'కాలేబు మోషే యెదుట జనులను నిమ్మళ పరచిమనము నిశ్చయముగా వెళ్లుదుము; దాని స్వాధీనపరచుకొందుము; దాని జయించుటకు మన శక్తి చాలుననెను.' (సంఖ్యాఖాండము 13:30)

క్రైస్తవ నాయకులు, నాయకత్వం గురించి నిర్లక్ష్యంగా ఉండకపోవడం మాత్రమే కాదు, వారు ముందుకు సాగాలంటే వారి ముగింపు సత్యం మరియు విశ్వాసం రెండింటిని సూచించాలి. మాక్స్వెల్ వ్రాస్తూ ' నీ మనస్సులో చిన్న ప్రయాణాన్ని నమ్మకంతో చేయలేకపోతే, నిజజీవితంలో నీవు చేయలేవు' అని చెప్పెను. అయినప్పటికీ దానికి సాహసం చాల అవసరం, నిజానికి దేవునిపై నమ్మకం కావాలి.

**పరిశుద్ధాత్మ అభిషేకం:**

ఈరోజు ఎంచుకున్న అంశం యొక్క రహస్యం, అనగా ముఖ్యంగా రూపశిల్పిగా (భవిష్యత్తుకు) లేక కాపరిగా ఉండటానికి, దేవుని అభిషేకం నీ పై  వుండాలి. ప్రతీ క్రైస్తవుడు తప్పనిసరిగా 'ఆత్మచే నింపబడాలి' (ఎఫెస్సియులకు 5:18). అలాగైతే నాయకునికి అభిషేకం ఇంకెంత అవసరం? దేవుని అభిషేకం నీపై ఉంటేనే, కాపరిగా లేక రూపశిల్పిగా,

నీ గతాన్ని గురించి ఆలోచిస్తూ, సాహసం మరియు విశ్వాసంతో కలిసి నీ ప్రస్తుతంలోనికి మరియు భావిష్యతులోనికి నడువగలవు.

సువార్తలను త్వరగా విచారణ చేస్తే, యేసు ప్రభువుకు తనపై మరియు తన పరిచార్యపై దేవుని అభిషేకం ఉన్నట్లు స్పష్టమైన వర్ణన కనిపిస్తుంది. ఇంకో మాటల్లో, యేసు ప్రభువుకు తనలో, తన ద్వారా దేవుని శక్తి పని చేస్తుంది అని అర్థం. ప్రధాన కాపరిగా వున్న యేసుప్రభువుకే అభిషేకం అవసరమైతే , నాయకునిగా నీకెంత అవసరం? అది ఏ స్థాయి లేక ఏ రకమైన నాయకత్వం అయినా సరే. లూకా 4 దీనికి ఒక మంచి ఉదాహరణ 'యేసు పరిశుద్ధాత్మ పూర్ణుడై యొర్దానునదినుండి తిరిగి వచ్చి, నలువది దినములు ఆత్మచేత అరణ్యములో నడిపింపబడి..' (లూకా 4:1). యేసు యెడారిలో ఉన్నప్పుడు, సాతాను చేత శోధింపబడి జయించినారు. ఆయన ఎలా జయించారు? రెండు సందర్భాలలో పరిశుద్ధ గ్రంథం లోని ద్వితియోపదేశకాండం 6 మరియు 8 నుండి ఉదహరించారు. బహుశ ఆ ఉదయమునే ద్వితియోపదేశకాండంను యేసు ధ్యానించి ఉండొచ్చు. దైవ వాక్యం యొక్క అధికారపూర్వకశక్తి యేసు ప్రభువుకు తెలుసు. అందుకే ' ఈ విధంగా వ్రాయబడి వుంది...' అని తరుచు ఉదహరించారు. కనుక దేవుని యొక్క అభిషేకం కలిగి వుండటం అంటే దేవుని సత్యాలచే నింపబడుట (తెలుసుకొనుట), అంటే దేవుని వాక్యంచే నిరంతరం పోషింపబడాలి (తరచూ, కొంచం కొంచంగా). ద్వితియోపదేశకాండం నుండి సాతానుపై యేసు ప్రభువు ఉదహరించిన వాక్యం ఈ విధంగా వుంది 'ఆహారమువలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతి మాటవలన నరులు బ్రదుకుదురని...' ద్వితియోపదేశకాండం 8:3

"అప్పుడు యేసు, ఆత్మ బలముతో గలిలయకు తిరిగి వెళ్లెను....". (లూకా 4:14). ఇక్కడ కూడా అభిషేకాన్ని చూడవచ్చు. దీని తర్వాత యేసు ప్రభువుకు ఏమి సంభవించింది? దేవుని అబిషేకమునకు మరియు దేవుని వాక్యమునకు చాల దగ్గర సంబంధం వున్నట్లు ఇక్కడ చూడగలం. ఆయన సమాజ మందిరం లోనికి వెళ్లి, "ప్రభువు ఆత్మ నామీద వున్నది..." అని యెషయా గ్రంథంలోని వాక్యమును చదువనారంభించి అందులోని మర్మములను ప్రకటించెను. '.... ఆయననేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినదని వారితో చెప్పసాగెను' (లూకా 4:21). క్రొత్త నిభందనలో చెప్పబడిన ఆదిమ సంఘంలో కూడా దేవుని అభిషేకం మరియు దేవుని సత్యం యొక్క దగ్గర సంబంధాన్ని మరల చూడవచ్చు. ఆదిమ సంఘాన్ని నూతన పచ్చిక ప్రాంతాలకు నడిపించే సమయంలో దేవుని అబిషేకం అపోస్తులుల నాయకులలో నింపబడినట్లు అపోస్తులుల కార్యములు ప్రారంభంలో చూస్తాం. పెంతెకోస్తు రోజున పరిశుద్ధాత్మ చేత నింపబడటం మరియు సువార్త ప్రకటనకు చాల దగ్గర సంబంధాన్ని అపోస్తులుల కార్యములు రెండవ అధ్యాయం లో స్పష్టంగా చూస్తాం. దేవుని వాక్యంలో లోతుగా అంటుకట్టబడి ఉండకపోతే, నాయకత్వం పై దేవుని అభిషేకాన్ని ఆశించలేము.

ద్రాక్షా తీగెలో వేరుపారిన స్థితిలో లేకపోతే, నాయకత్వంలో ఆత్మీయ ఫలాలు ఎలా ఫలిస్తాం? దైవ లక్షణాలను కలిగి ఉండటానికి ప్రధానమైన ఈ అంశాన్ని 5 మరియు 6 వారాల్లో చూద్దాం. మొట్టమొదటి క్రైస్తవ నాయకులకు యేసు ప్రభువు ఈ విధంగా చెప్పెను 'ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు....నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండినయెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింప బడును. మీరు బహుగా ఫలించుటవలన నా తండ్రి మహిమపరచబడును (యోహాను 15:5, 7, 8)

**ముగింపు**: ప్రతీ ఒక్కరిని ప్రేరేపిస్తూ లేక ప్రభావితం చేస్తూ, మార్గాన్ని చూపిస్తూ, సరైన మార్గంలో ముందుకు నడిపించడం నాయకుని బాధ్యత. అంతేగాని, తొందరపాటుతో స్పందించడం కాదు. ఎవరో ఈ విధంగా చెప్పెను 'నీ భవిష్యతును నీవే మలుచుకోవాలి, లేకపోతే నీ భవిష్యత్తే నిన్ను మలిచివేస్తుంది'. కాని దీనంతటిలో దేవుని ఆత్మ మరియు శక్తి నీలోను, నీ జీవితం ద్వారాను పనిచేయడం చాల ప్రాముఖ్యమైనది. అది లేకుండా నాయకత్వం చేయడం చాల విచారకరం. నీకు దేవుని అభిషేకం చాల అవసరం. అది దేవుని వాక్యంలో ఎదగడం, ప్రార్థన, దైవ భక్తి గల జీవితం జీవించడం మరియు ఇతరులతో సహవాసం కలిగి వుండటం ద్వారానే సాధ్యమవుతుంది.